# అవ్వ

(స్మృతి కవిత)



సబ్బని లక్ష్మీనారాయణ

# అవ్వ

(స్మృతి కవిత)

సబ్బని లక్ష్మీనారాయణ

శరత్ సాహితీ కళాస్రవంతి, కరీంనగర్.

2010

# AVVA
**SMRUTHI KAVITHA**


**Sabbani Laxminarayana**

6-6-302, Sainagar,

KARIMNAGAR - 505 001.

ln_sabbani2003@yahoo.com.

Mobile: 9247270941

Website : www.laxminarayanasabbani.com



**First Edition : September- 2010.**

**Copies : 500**

**Price : Rs. 33/-**

**Cover Design: Govardhan**

**For Copies :**

**Smt. Sabbani Sharada.**

**6-6-302, Sainagar,**

**Karimnagar - 505 001.**

**Ph : 0878-2230339.**

*****

*****

**Composed & Printed at :**

**Aryan Graphics & Offset Printers**

**Tilak Road, Near Tower Circle,**

**KARIMNAGAR.**

**Cell : 9618822212**



# అవ్వ గారి అవ్వ

# నాగుల వెంకటరాజవ్వ

మరణం : 6-11-1980

# అవ్వ
## (స్మృతి కవిత)

అవ్వంటే అద్భుత కావ్యం

అపురూప జ్ఞాపకం నాకు

తొలినాటి మానవులు ఆదాం-అవ్వల్లో అవ్వలా

పుట్టింది రేకొండ గ్రామం చిగురుమామిడి మండలం

మెట్టినింటికి వచ్చింది బొమ్మకల్ గ్రామం కరీంనగర్ మండలం

అవ్వకు ఆ పేరు ఎందుకు పెట్టారో నాగవ్వ అని

బహుశా అవ్వగారి అమ్మ ఇంటి వెనుక ఊడల మర్రి దగ్గర

పెద్దమ్మ గుడి పుట్టలో పెద్ద నాగుపాము ఉండేదట

అవ్వ నాగుల నర్సింలుకు నాగుల వెంకటరాజవ్వలకు

పుట్టింది నాలుగో సంతానంగా

పుట్టినకం ఏడుపే లేదట

అవ్వ చచ్చిపోయిందనుకున్నరట

రెండు రోజులు ఇంటి వెనుక మర్రి కిందనే పారేసింద్రట

పాలు పోసింద్రట అవ్వ బతుకాల్నని

అవ్వ బతుకుతే నాగన్నా! ఈ బిడ్డ బతుకుతే నీ పేరు పెట్టుకుంటమని

నాగన్నను మొక్కుకొన్నారట

అప్పుడు రెండు రోజులకు పసి బిడ్డలో కదలిక వచ్చిందట

అవ్వ బతికి బట్ట కట్టిందట

ఇంటి వెనుక మర్రి కింద పెద్దమ్మకాడి

పుట్టలోని నాగన్న పేరు మీద

అవ్వ పేరు నాగవ్వ అని పెట్టుకున్నరట

ఎవరు పెట్టుకుంటారు తెలిసి తెలిసి నాగవ్వ అనే పేరును

నాగవ్వ అంటే నాగమ్మ అంటే

కష్టాల కన్నీటి బాలనాగమ్మ కథలా ఉంటుంది అవ్వ కథ

నాగవ్వ అంటే యుద్ధాలు చేయకున్నా, తంత్రాలు చేయకున్నా

పల్నాటి నాగమ్మ పట్టుదలలా

పనితనంలా ఉంటుంది అవ్వ కథ!

అలా అవ్వ పుట్టుక ఒక కష్టాల పుట్టుక

కొందరు పనిచేయడానికి, కష్టపడడానికి పుడతారేమో!

అవ్వ కష్టాలను వెళ్ళదీయడానికే పుట్టిందేమో

అవ్వ బతుకు కన్నీటి సముద్రమేమో

రెక్కాడితే డొక్కాడని ఇంట్లోనే పుట్టింది

అవ్వా ! నిను తలుచుకుంటుంటే

దుఃఖం ఊట బావిలా పొంగుకొస్తుంది

నీటి పాయలా ప్రవహిస్తు వస్తుంది

తెరలు తెరలుగా పొరలు పొరలుగా గుండెను చీల్చుకు వస్తుంది

ఎన్నని చెప్పాలి, ఏమని చెప్పాలి

జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసీ అన్నారు

మన ఊళ్ళో నేను ఎవరి కొడుకును

సబ్బని నాగవ్వ కొడుకునంటే కదా అందరికి తెలిసేది

నా ఉనికి అస్థిత్వం నువ్వే కదా తల్లీ !

నీ ప్రేమ, నీ పేరు, నీ కీర్తి ఎంత గొప్పది !

మనిషికి ఒక పేరు ఉంటుంది.

అది తన ఉనికి అస్థిత్వంతోనే వస్తుంది.

నువ్వేమి మణులు కోరలేదు, మాన్యాలు కోరలేదు.

మిద్దెలు కోరలేదు, మేడలు కోరలేదు.

కేవలం బతుకడానికి తన పిల్లలను బతికించుకోవడానికి

పక్షిలా నిరంతరం ఆరాటపడ్డావు

తల్లి కోడి పిల్లల్ని తన ఎదకింద పొదుపుకొని సాదుకున్నట్లు.

నీ ఐదుగురు బిచ్చాలను (బిడ్డలను) సాదుకొన్నావు

పిట్టపిల్ల తన పిల్లలకు నోట్లో గింజలను ఏరిపెట్టినట్టు

నీ బిడ్డలకు ఉన్నంతలో పెట్టి

కలో, గంజో తాగిపించి బతికించుకున్నావు!

ఎన్నడూ ఎవర్ని దేహి అని అడుక్కోలేదు !

బహూశా నువ్వు శ్రమదేవతవు

పనియే నీకు దైవం !

పొలం పనిలో నాట్లేయడానికో, కలుపు తీయడానికో,

వరి కోయడానికో, మిరపకాయలు ఏరడానికో,

జొన్నకంకి కొయ్యడానికో, మక్క జొన్న కొయ్యడానికో, బూరు తీయడానికో,

కంది చేను కొయ్యడానికో నీ చేతులు సదా సమాయత్తమయ్యేవి.

ఏ ఋతువులో, ఏ కాలంలో ఏ పంటలు వస్తాయో

ఆయా ఋతువులో, ఆయా కాలాల్లో, ఆ పంట దినుసులన్ని

నీ చేతి శ్రమ వైభవానికి అందివచ్చేవేమో !

మమ్మల్ని ఎన్నడైనా కూటికి ఉపాసం ఉంచావా?

కష్ట జీవిలా పని చేసి పక్షిలా శ్రమిస్తూ పనిచేస్తూ

నీ బిడ్డల్ని సాదుకున్నావు కదా!

మన ఊరి పొలాలన్ని పాటి మీదనో, ఈరన్ గడ్డనో,

ఏటిగడ్డనో, కాలువ పొలమో, నల్ల చెరువో, గుండ్ల చెరువో, గోదమ కుంటనో

నువ్వు నాటు వెయ్యని, కలుపు తియ్యని చేను, పొలం ఉందా మన ఊళ్ళో

అవునూ ! నువ్వు అందరిక నోళ్ళలో నాలుకలా మెసిలిన నాగవ్వవు కదా !

అందరి కష్టాలను తన కష్టాలుగా బావించిన తల్లివి కదా !

ఎవరికి ఏ కష్టం వచ్చినా నీ మాటల మంత్రాలతోనో

నీ చేతల ఊరడింపులతోనో సేద తీర్చిన తల్లివి కదా!

ఎవరితోనైనా ప్రేమతో మాట్లాడే కల్లాకపటం లేని మనిషివి కదా !

గీ సబ్బని నాగవ్వ అంటే ఎవరికి తెలువదని

గణ గణ గంట కొట్టినట్టు నీ మాటే ఒక ప్రవాహం

నీ కలుపు గోలు తనమే అందరిలో నీకు ఒక ప్రత్యేక గుర్తింపు నిచ్చింది.

రెక్కాడితే డొక్కాడని బతుకులే కదా మనవి!

గుంటెడో రెండు గుంటలో నాయిన తరుపున వచ్చిన ఇల్లే కదా !

ఆస్తులు, మేడలు, పొలాలు, మిద్దెలు, బంగళాలు, నగలని

ఏమున్నాయని మనకు

నిజంగా! నిజంగా! ఎలా పెంచావు మమ్మల్ని

బట్ట, పొట్టకయితే చావనియ్యలేదులే మమ్మల్ని

నాయిన చనిపోయినప్పటికి నీకు నలుపయేళ్ళుంటాయేమో!

పెద్దక్క రాజక్క పెళ్ళి మాత్రమే అయ్యింది నాయిన చనిపోయేవరకు

సత్తక్క, నేను, సులోచన నీ వెంబడి

ఏడెనిమిదేళ్ళ సత్తక్క, ఆరేడేళ్ళ నేను,

మూడు నాలుగేళ్ళ నీ చిన్న బిడ్డ సులోచన

అవునూ ! మమ్మల్ని పెంచాలి కదా తల్లీ !

మమ్మల్ని సాది సవరించాలి కదా తల్లీ !

మాకు దారి చూపాలి కదా తల్లీ !

మమ్మల్ని ఇంటివాళ్ళని చేయాలి కదా తల్లీ !

నీ బతుకంతా శ్రమ జీవిలా బతుకడమే

కొందరు తినడానికే బతుకుతారట

కొందరు బతుకడానికే తింటారట

అవునూ మనం బతుకడానికే తిన్నం కదా

బతుకాలి పని చెయ్యాలి, పని చెయ్యాలి

కూలి పని చెయ్యాలి, నాట్లు వెయ్యాలి, కలుపు తియ్యాలి,

వరి కొయ్యాలి, తట్ట మోయ్యాలి

తనవిగా, స్వంతవిగా కాక

కేవలం పని కోసమే పని చెయ్యాలి

శ్రమ కోసం పని చెయ్యాలి

బతుకు దెరువు కోసం పని చెయ్యాలి

రోజుకెంతని కూలి మనిషికి ఆఠానా (యాబై పైసలు)

మూడు చుక్కలు (75 పైసలు) అయితే మరి ఎక్కువ కదా!

అలా మమ్మల్ని సాదడానికి

పెంచడానికి నీ బ్రతుకంతా శ్రమనే

నీ బ్రతుకంతా కష్టం, కన్నీరే

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1845**

* * *